నవ్వుతారు పకపక మని నవ్వుతారు

తాటాకులు కడతారు ఛీ ఛీ అని తిడతారు ॥2॥

నవ్వుతారు విరగబడి నవ్వుతారు

వావిలేదని వరసలేదని వావి వరసలులేని అందుడని కామందుడని విరగబడి నవ్వుతారు

నవ్వుతారు పకపక మని నవ్వుతారు

మల్లిపాదులో ఉల్లి మొలిస్తే ॥2॥ మల్లె అని అంటారా

కాకి సరిగమలు నేర్చుకున్న కోకిల అని అంటారా

వయసుడిగిన వాడు పసిపిల్లను పెళ్లాడితే పడుచువాడంటారా పైత్యం ముదిరిందంటారా

వావి వరసలులేని అందుడని కామందుడని విరగబడి నవ్వుతారు

నవ్వుతారు పకపక మని నవ్వుతారు

కంటికి దిద్దే కాటుక పెదవికి పూస్తావా మెడలో వేసే దండను నడుముకు చుడతావా ॥2॥

చింతచెట్టుకు సంపెంగలు పూయించాలనుకున్నావా యుగ యుగాల ధర్మానికే ఎదురీదాలనుకున్నావా

ఏమిటి నువు చేస్తున్నదేమిటి..



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org